తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
27 మార్చి 2026
పేజీలు : 12
Follow :




గ్రామాలను అనుసంధానం చేస్తూ ...

# ఆర్టిసి బస్సుల సౌకర్యం



వనపర్తి బ్యూరో మార్చ్ 26 జనం సాక్షి
వనపర్తి నియోజకవర్గంలోనీ ప్రతి గ్రామానికి ఆర్టిసి బస్సు సౌకర్యం కల్పించేందుకు, వనపర్తి ఆర్టిసి డిపోకు కొత్తగా 20 ఆర్టీసీ బస్సులు కావాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి కోరారు. గురు వారం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారి అధ్యక్షతన అసెంబ్లీ హాల్ 1లో నిర్వహించినా ప్రత్యేక సమా వేశంలో పలు వురు ఎమ్మెల్యేలు, ఆర్టీసీ యాజమాన్యం, అధి కారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి పట్ట ణంలోని ఆర్టీసీ డిపో బస్టాండ్ వైపు రోడ్డులో, డిపో గోడలకు అనుసంధానంగా ఉన్న చిరు వ్యాపార సముదాయాలను, వెనకాలకు జరిపి కట్టుకునే విధంగా చేసి రోడ్డు వెడల్పుకు ఆర్టీసీ డిపో యాజమాన్యం సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలో 20 ఎకరాలలో కొత్త బస్ డిపో నిర్మించను న్నట్లు ఆయన తెలిపారు. వనపర్తి డిపోకు కొత్తగా 20 బస్సులను మంజూరు చేయాలని మంత్రిని కోరారు. వనపర్తి పట్టణంలో రెండు మినీ బస్సులను (సిటీ బస్సు మాదిరిగా) ఏర్పాటు చేయాలని, దీంతో వనపర్తి లోని విద్యార్థులకు వ్యాపారస్తులకు ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పెబ్బేరు నుంచి కొల్లా పూర్ వయా యాపర్ల గుమ్మడం, గుమ్మడం తండా, చిన్న గుమ్మడం కలుపుతూ ఉదయం, సాయంత్రం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరిన ఎమ్మెల్యే, వనపర్తి నుంచి వయా మానాజిపేట్ మహబూబ్నగర్కు నాలుగు ట్రిప్పులు అద నంగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. వనపర్తి - పెద్దమందడి మండల కేంద్రానికి షటిల్ బస్ ఏర్పాటు చేసి రోజు పది ట్రిప్పులు తిరిగేలా చూడాల న్నారు. నూతన ఆర్టీవో కార్యాలయ భవన నిర్మాణం కోసం వనపర్తి జిల్లా లో రోడ్డు ట్రాన్స్పోర్ట్ కార్యాలయానికి (ఆర్టీఓ)నూతన భవన నిర్మాణం కోసం అప్పాయి పల్లి, దగ్గర కేటాయించిన స్థలంలో వెంటనే కార్యాలయ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా వనపర్తి, పెబ్బేరు పట్టణాల్లోని ఆర్టీసీ బస్టాండ్లలో నిర్మించనున్న సీసీ బెడ్ లకు సంబంధించి వనపర్తి బస్టాండ్‌కు 2.50 కోట్లు మంజూరు అయి ఉన్నాయని, అదేవిధంగా పెబ్బేరు బస్టాండ్ లోని సిసి బెడ్ నిర్మా ణానికి రూ. 1. 20 కోట్ల రూపాయలు మంజూరై ఉన్నాయని వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.






# గ్రామాల సమగ్ర అభివృద్ధి మా లక్ష్యం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి గుమ్మడిదల మండలంలో ఎన్ఆర్ఇజిఎస్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గుమ్మడిదల మార్చ్ 26 జనం సాక్షి
సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బుధవారం మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి, రామిరెడ్డిబావి, కానుకుంట గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన వివిధ అభివృద్ధి పనులకు మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. గ్రామాలలో అంతర్గత రహదారులతో పాటు గ్రామాల మధ్య అనుసంధాన రోడ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు పరిశ్రమల భాగస్వామ్యంతో సిఎస్ఆర్ నిధులు సైతం అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతిఒక్కరు మిగతా6లో

# అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు

జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్



మెదక్ మార్చి 26 (జనం సాక్షి)
జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశంలో జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరిం చారు. గురువారం మెదక్ కలెక్టరేట్లో నిర్వహి ంచిన జిల్లా స్థాయి శాండ్ కమిటీ సమా వేశంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు తాసిల్దార్లు , మైనింగ్ ,ఇరిగేషన్, పంచాయతీ హౌసింగ్ అధికారులతో కలిసితో కలిసి పాల్గొని మాట్లాడారు. ఇసుక రవాణా పూర్తి గా ప్రభుత్వ నిబంధనలకు అను గుణంగా జరగాలని అధికారులను ఆదేశిం చారు. ప్రతి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులకు సకాలంలో ఇసుక అందించేందుకు ఆన్లైన్లో నమోదు చేయించాలన్నారు. పోలీస్, రెవెన్యూ, మైనింగ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఒక మొబైల్ టీం ఏర్పాటు చేసి అక్రమంగా ఇసుక రవాణాను అడ్డుకోవాలన్నారు. తహసీల్దార్లు వారానికి కనీసం రెండు సార్లు రీచ్లను సందర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

పెద్ద శంకరంపేట్: మార్చి 26 (జనం సాక్షి)
పెద్ద శంకరంపేట ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహి స్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమగ్ర వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సేవల నిర్వ హణను పరిశీలించి ప్రజలకు అందుతున్న చికిత్సలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిబిరంలో గైనకాలజిస్ట్, పీడియా ట్రిషన్, ఆప్తమాలజిస్ట్ సేవలు అందిస్తూ మహిళలు చిన్నపిల్లలు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారి స్తున్నట్లు తెలిపారు. ఆశా వర్కర్ల ద్వారా అనారోగ్యంతో మిగతా4లో

# “సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అండ”



చేర్యాల (జనంసాక్షి) మార్చి 26: ఆకునూరు గ్రామంలో జనగామ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూ రి ప్రతాప్ రెడ్డి ఆదేశాలతో గురువారం ప్రభుత్వ విప్ ఐలయ్య సహ కారం తో ఆకునూరు గ్రామ నివాసి అమర గొండ కిష్టయ్యకు రూ. 50,000 చెక్కును జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు, భూపతి కలిసి అందజేశారు.

# ఐదేళ్ల కాలంలో గ్రామాన్ని నందనవనంగా మారుస్తా...

**గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్**



కొల్చారం, మార్చి 26, (జనం సాక్షి): కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ప్రజలు నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఐదేళ్ల కాలంలో గ్రామాన్ని నందన వనంగా మారుస్తానని గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ అన్నారు. కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయల వ్యాయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఈ మంజూరు కి సహకరించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ దయాకర్ గౌడ్ ఉపసర్పంచ్ దుర్గాప్రసాద్ (నాని), పంచాయతీ సెక్రటరీ అరుంధతి ,వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు నవీన్ ,మల్లేశం, నాగరాజు, రాజా గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకు కృషి చేస్తాం

**- జేఏసీ పట్టణ కన్వీనర్ తాడెం వెంకటస్వామి**




చేర్యాల (జనంసాక్షి) మార్చి 26 : చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం పట్టణంలోని 12 వార్డుల్లో పర్యటించి రెవెన్యూ డివిజన్ ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తామని జేఏసీ చేర్యాల పట్టణ కన్వీనర్ తాడెం వెంకటస్వామి, కో కన్వీనర్ బస్వగళ్ల రమేష్ తెలిపారు. గురువారం చేర్యాల పట్టణంలోని జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల కాలంగా జేఏసీ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్ సాధన కోసం అనేక ఉద్యమాల నిర్వహిస్తూ ధర్నాలు రాస్తారోకోలు దీక్షలు చేపట్టినా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా అశాస్త్రీయంగా విడదీసి చేర్యాలను ముక్కలు చెక్కలుగా చేసి ఈ ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం చేసిందని విమర్శించారు. ఈప్రాంత ప్రజల ఆకాంక్ష చిరకాల కోరికను నెరవేర్చడం కోసం త్వరలో 12 వార్డుల్లో కమిటీలు ఏర్పాటు చేసి జేఏసీని బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. తమ ఎన్నికకు కృషిచేసిన జేఏసీ చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట జేఏసీ నాయకులు ఈరి భూమయ్య, నంగి కనకయ్య, సుంకోజు రజిత, నర్సయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

## అంగన్వాడిలో అన్న ప్రాసన, సీమంతాలు

కోహెడ మార్చి 26 (జనంసాక్షి): అంగన్వాడి కేంద్రాల లో గర్భిణులకు, తల్లీబిడ్డలకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని స్థానిక సర్పంచ్ పెరుక సరిత అన్నారు. గురువారం మండలంలోని నాగసముద్రాల అంగన్వాడీ కేంద్రంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ పెరుక సరిత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో బాల,బాలికల కు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. కార్యక్రమం లో ఉప సర్పంచ్ పర్వతం సారయ్య, ఏఎన్ఎం తైదల జ్యోతి, అంగన్వాడి టీచర్ వీ శారద, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, కమిటీ సభ్యులు, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.



# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

సంగారెడ్డి, మార్చి 26 (జనం సాక్షి) జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలలో స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న వైద్య స్క్రీనింగ్ శిబిరాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు, హెల్త్ రికార్డుల నిర్వహణ, మెడికల్ ఆఫీసర్ గది, ఔషధ నిల్వ గది, ప్రయోగశాల తదితర విభాగాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జీజీహెచ్ సూపరిం టెండెంట్ మురళీకృష్ణ, డీసీహెచ్ఎస్ కవిత, డాక్టర్ శశాంక్ వైద్యాధికారులు పాల్గొన్నారు.



## 30న ఉద్యమకారుల అసెంబ్లీ ముట్టడి విజయవంతం చేద్దాం

**- ఉద్యమకారులు గోవిందు వెంకటేశం, మాదాసు శ్రీనివాస్**

కోహెడ మార్చి 26 (జనంసాక్షి): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఒరుగంటి ఆనంద్, జిల్లా అధ్యక్షులు కనకం కుమార స్వామిల ఆదేశాల మేరకు టఫ్ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు గోవిందు వెంకటేశం నేత హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాదాసు శ్రీనివాస్ లు కోహెడ లో విలేకరుల తో మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ఉద్యమకారులు మాతో కలిసి అసెంబ్లీ ముట్టడికి రావాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమ కారులను స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఉద్యమ కారులకు సరైన గుర్తింపు రాలేదని అమరుల త్యాగాల, 1ఉద్యమకారుల పోరాటాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణలో ఉద్యమకారులకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని, గత నెలలో ఉద్యమకారులను గుర్తించడానికి కమిటీ వేస్తామని వెయ్యకపోవడంతో రాష్ట్ర నలుమూలల నుండి ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా అసెంబ్లీ ముట్టడికి రావాలని వారు పిలుపునిచ్చారు.

# డబ్బాలలో పెట్రోల్, డీజిల్ నిల్వ నిషేధం

**- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**



మెదక్ మార్చి 26 (జనం సాక్షి) జిల్లాలో పెట్రోల్, డీజిల్‌ను డబ్బాలు, ప్లాస్టిక్ కంటైనర్లు లేదా వాటర్ బాటిళ్లలో పోయడాన్ని పూర్తిగా నిషేధించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. ఇంధనాన్ని డబ్బాలలో నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం అధికంగా ఉంటుందని హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా ఎవరూ కూడా పెట్రోల్, డీజిల్‌ను ఇంట్లో లేదా ఇతర ప్రదేశాల్లో డబ్బాలలో నిల్వ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్లాస్టిక్ బాటిళ్లలో నిల్వ చేయడం వల్ల లీకేజీలు, అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు చట్టపరమైన సమస్యలకు దారితీసే అవకాశముందని తెలిపారు.

# పరిశ్రమల భాగస్వామ్యం అభివృద్ధిలో మరింత పెరగాలి

- పటాన్ చెరువు శాసన సభ్యులు మహిపాల్ రెడ్డి
- బొల్లారంలో ఐటిసి పరిశ్రమ ఆధ్వర్యంలో పాఠశాలలకు కంప్యూటర్లు, బల్దియాకు ఆటోల పంపిణీ



జిన్నారం మార్చ్ 26 (జనం సాక్షి ) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం గురువారం రోజున అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ బొల్లారం డివిజన్ పరిధిలోని ఐటీసీ పరిశ్రమ సౌజన్యంతో 32 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన కంప్యూటర్లు, చెత్త సేకరణ ఆటోలు, త్రి చక్ర సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొల్లారం పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలలకు 15 కంప్యూటర్లు, రెండు ప్రింటర్లు, బొల్లారం మున్సిపల్ విభాగానికి 8 చెత్త సేకరణ ఆటోలు, దివ్యాంగుల కోసం 3 త్రి చక్ర సైకిళ్లను లను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీసీ కంపెనీ తన సామాజిక బాధ్యతలో భాగంగా పాఠశాలల అభివృద్ధికి, బొల్లారం డివిజన్ పరిధిలో పారిశుధ్యం పెంపొందించేందుకు సహకారం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గంలో ప్రభుత్వం అందించే నిధులతో పాటు స్థానికంగా ఏర్పాటుచేసిన పరిశ్రమల సహకారంతో సిఎస్ఆర్ నిధులను అభివృద్ధి పనులకు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేస్తే అభివృద్ధి సుసాధ్యం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సిఐ రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఐటీసీ సంస్థ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ప్లాంట్ హెడ్ సుబ్రహ్మణ్యం, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రశ్నించే గొంతుకులపై ఎమ్మెల్యే భారీ కుట్ర

**విద్యార్థి, మహిళా,ప్రజా సంఘాల మద్దతు**



వనపర్తి బ్యూరో మార్చి 26 జనం సాక్షి అక్షర స్కూల్ లో మైనారిటీ బాలికపై సోమవారం నాడు ,జరిగిన అత్యాచారాన్ని ప్రశ్నించడానికి వెళ్ళిన నాయకులు నందిమల్ల.అశోక్, చీర్ల.చందర్, మెకానిక్.శ్రీను మరో 6మందిపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ పోలీస్ స్టేషన్ ముందు గురువారం నాడు మెరుపు ధర్నా నిర్వహించారు. బి.ఆర్. ఎస్ నాయకులు గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యములో అక్రమంగా అరెస్టు చేసిన నాయకుల్ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆడపిల్లపై అత్యాచారం చేసిన నిందితున్ని యాజమాన్యాన్ని కాపాడాలని,ఎమ్మెల్యే చేసిన భారీ కుట్రలో బాగంగా నాయకులను అరెస్ట్ చేశారని, వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పరంగా బాధిత బాలికకు,కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షములో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని నాయకులు హెచ్చరించారు. అక్రమ అరెస్టులకు నిరసనగా, వేలాదిమంది పోలీసు స్టేషన్ ముట్టడించారు. బేషరతుగా నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల తీరుపై సర్వత్రా నిరసన వ్యక్తం చేశారు. రాజకీయ,విద్యార్థి,మహిళా,ప్రజా సంఘాల మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజశేఖర్ గౌడ్, పెద్దిరాజు, కాగితాల లక్ష్మీనారాయణ, ఉంగ్లం తిరుమల్ మున్సిపల్ కౌన్సిలర్సు మురళి సాగర్ శ్రీకర్ గౌడ్ చింటూ సమద్ స్టార్ రహీం, హేమంత్ ముదిరాజ్, జోహార్ హుస్సేన్, సూర్యవంశం గిరి, యుగంధర్ రెడ్డి, చిట్యాల రాము,సి.పి.ఎం నాయకులు పరమేశ్వరా చారి , సి.పి. ఐ నాయకులు గోపాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

మక్తల్, మార్చి 26 (జనంసాక్షి) : మక్తల్ మండలంలోని కాట్రేపల్లి గ్రామంలో ఇటీవల పాలమూరు ఎంపీ డి.కే. అరుణమ్మ నిధులతో గ్రామ అభివృద్ధికి సంబంధి ంచిన పనులు ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా 232 మీటర్ల సీసీ రోడ్ శంకుస్థాపన కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య ముఖ్య అతిథిగా హాజరైన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాట్రేపల్లి గ్రామ ప్రజలు పాలమూరు ఎంపీ డి.కే. అరుణమ్మ గ్రామ అభివృద్ధికి చేసిన సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి గ్రామ సర్పంచ్ గంటా బాలరాజు, నారాయణరెడ్డి, ఓబులేష్, భూత్పూర్ కురువ హనుమంతు, బ్యాటరీ రాజు, బీజేపీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చేగుంటలో విసీసీ రోడ్డు పనులు

**- ప్రారంభించిన సర్పంచ్ విద్యాదరి,**

**బీజేపీ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప**

కృష్ణ, మార్చి 26 (జనం సాక్షి): క్రిష్ణ మండలం చేగుంట, తంగిడి, గుడెబల్లూరు, ఐనాపూర్‌లో ఇటీవల విబిజి రాంజీ నిధుల ద్వారా బీజేపీ మండల నాయకుల అభ్యర్థన మేరకు పార్లమెంట్ సభ్య రాలు డీకే అరుణమ్మ ప్రతేక చొరవతో ఒక్కో గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి 5 లక్షల రూపా యలు నిధులు మంజూరు చేయగా గురువారం చేగుంట గ్రామ పంచాయతీ అడవి ఖానాపూర్ గ్రామంలో 120 మీటర్ల సీసీ రోడ్డు పనులను ప్రారంబించారు. ఆంజనేయ స్వామి దేవాలయం నుండి దుర్గమ్మ దేవాలయం వరకు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మం డల అధ్యక్షులు నల్లే నర్సప్ప మండల అభివృద్ధి కి ఎంపీ. డీకే అరుణమ్మ ప్రతేక శ్రద్ద కనబరుస్తున్నారని అన్నారు. భవిష్యత్ లో ప్రతేక నిధులు మంజూరు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈ కళ్యాణ్ రెడ్డి, ఏ ఈ మారుతీ మండల ప్రధాన కార్యదర్శి డి రాఘు వేంద్ర ,బీజేపీ యువ నాయ కులు సంజీవ్ రెడ్డి గౌడ్,ఉప సర్పంచ్ విజయగౌడ్ , అంపు గౌడ్,వార్డు సభ్యులు సుధా కర్ రెడ్డి, వడ్ల మారెప్ప, దేవమ్మ దొడ్డప్ప , రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.





## ఒకే రోజు 7 సాధారణ కాన్పులు

అయిజ జనం సాక్షి : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ జి. చంద్రకళ నేతృత్వంలో ఒకే రోజు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గర్భిణులకు ఏడు సాధారణ కాన్పులను చేశారు. డిఎంహెచ్ఓ, మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ ఆదేశానుసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి గర్భిణులకు 99 శాతం నార్మల్ డెలివరీలు చేయాలి. మిగిలిన 1% జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయాలనే ఆదేశాలు ఉన్నాయి. ఉన్నతాధికారుల సలహాల సూచనలను మేరకే సాధారణ కాన్పులు చేయడం సాధ్యమైందని అన్నారు. ఈ విషయమై ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సిబ్బంది ఆమెను అభినందించారు. ఈ విషయం డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగన్న వైద్య సేవలకు ఇది నిదర్శనమని అన్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున నార్మల్ డెలివరీలు మా సిబ్బంది చేస్తున్నారు. జిల్లాలోనే ఎన్నోసార్లు ముందుండి అవార్డులు అందుకున్నారని గుర్తు చేశారు.

## యుద్ధం ఎక్కడో జరిగితే ఉద్యోగుల పెన్షన్ సొమ్ము ఆవిరి కావాలా?

**- యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు**

మల్దకల్ మార్చి 26 (జనంసాక్షి)మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారంపంచాయతీ కార్యదర్శుల సమావేశంలో సిపిఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు సూర్యప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో సిపిఎస్ విధానం వల్ల జరిగే నష్టాన్ని వివరించారు. జిల్లా అధ్యక్షులు నాగ రాజు మాట్లాడుతూ ప్రపంచం ఎక్కడోయుద్ధ మేఘాల మధ్య ఉంటే, దాని సెగ మన ప్రాన్‌అకౌంట్లను దహిస్తోంది.ఇరాన్–ఇజ్రా యెల్ మధ్య యుద్ధం వల్ల షేర్ మార్కెట్లు కుప్పకూలుతుంటే, మన జీవితాంతం కష్టపడి దాచుకున్న పెన్షన్ సొమ్ము కళ్లముందే ఆవిరి అయిపోతుందని వాపోయారు. తెలంగాణ రాష్ట్ర కంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు ఖాజామీర్, బసిరెడ్డి, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## ఒలంపియాడ్, ఐఐటిబిజేఈఈ, నెట్ ర్యాంకర్స్‌కు మెడల్స్ బహుకరణ

సదాశివపేట మార్చి 26(జనం సాక్షి)
గురువారం పట్టణంలోని జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో ఒలంపియాడ్, ఐఐటి బి జైఈఈ/నెట్ ఫిబ్రవరి నెలలో నిర్వహించిన టెస్ట్ విజేతలకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు బి.మహేందర్ చేతులమీదుగా విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడు మాత్రమే అత్యున్నత స్థానానికి ఎదుగుతారని, దానికోసం పక్క ప్రణాళికతో చదవాలని సూచించారు. జీనియస్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు ఐఐటి, నెట్ పోటీ పరీక్షలకు ఇప్పటి నుండే అత్యుత్తమ శిక్షణ ఇవ్వడాన్ని అభినందించారు. పాఠశాల ఛైర్మన్ ముద్ద నాగనాథ్, వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, సెక్రటరీ పోల శెంకటేశం, కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రీతి ,వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కంటి శిబిరంలో 86 మందికి పరీక్షలు, 41 మందికి కంటి ఆపరేషన్లు



నాగర్ కర్నూల్, మార్చి 26 (జనంసాక్షి):
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా గురువారంనాడు పాత కలెక్టరేట్ భవనం 102 గది లో నిర్వహించిన కంటి చికిత్స శిబిరం విజయవంతమైనట్లు నాగర్ కర్నూల్ జిల్లా అందత్వ ప్రోగ్రాం అధికారి డాక్టర్ హెచ్.ప్రదీప్ తెలిపారు. ఈ శిబిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన86 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో అర్హులైన క్యాటరాక్ట్ పొరగల 41 మందిని గుర్తించి ప్రత్యేక అంబులెన్స్ లో లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి పంపినట్లు ఆయన తెలిపారు. రోగులకు ఆప్తాలమిక్ అధికారి కోట్ర బాలాజీ ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది వై. శ్రీనివాసులు, సుకుమార్ రెడ్డి, నరసింహ, చెన్నకేశవులు, ప్రకాష్, సురేష్, ఎన్.వెంకటేశ్వర చారి, సురేష్ చారి, కళ్యాణ్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

మఖ్తల్, మార్చి 26 (జనంసాక్షి) : రాష్ట్ర గురుకుల ఫలితాల్లో మక్తల్ అక్షర ఉన్నత పాఠశాలు విద్యార్థులు 8 మంది ప్రతిభ చాటినట్లు పాఠశాల పాఠశాల డైరెక్టర్ రాఘవేంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో విద్యార్థులను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు, అలాగే నిరం తరం శ్రమించిన మా ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులు నవీన్, జీతా, అర్చన, మనోజ్, ధనుంజయ, జగదీశ్, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడు శ్రీ సీతారామచంద్ర మూర్తుల కళ్యాణం



మాగనూర్ (జనం సాక్షి): మాగనూరు మండలం నేరడగం గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో నేడు ఉదయం 10.30 గంటల నుండి 12.05 గంటల వరకు శ్రీరామ నవమి ని పురస్కరించుకుని నేరడగం గ్రామంలో శ్రీ వీరాం జనేయ స్వామి వారి దేవాలయం దగ్గర శ్రీ సీతారామ చంద్ర మూర్తుల కల్యాణం శ్రీ శ్రీ పంచమసిద్ధలింగ మహా స్వాముల వారి ఆధ్వ ర్యంలో అంగరంగ వైభవంగా జరుగును. అదేవిధంగా నేర దగం గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచు ఉప సర్పంచ్ వాడు సభ్యుల సుపరిపాలన పాలకమండలి సభ్యులకు సన్మాన కార్యక్రమం జరుగుతుంది అన్నారు.ఇట్టి దైవ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, శ్రీ రామ భక్తులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించగలరని సీతారామ చంద్రమూర్తుల కళ్యాణంకు ఆహ్వానించిన వారు నారాయణ స్వాతి బద్రి వారు తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

బాధపడుతున్న పిల్లలను గుర్తించి వైద్యుల వద్దకు తీసుకురావాలని సూచించారు. పోషకాహారం లోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి ఆరోగ్యక పరిస్థితిని పెరుగుపరచాలని పేర్కొన్నారు. క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి అవసరమైన రోగులను ఉన్నత వైద్య సేవల కోసం ఎంజీఎం ఆసుపత్రికి రిఫర్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పెద్ద శంకరంపేట పీహెచ్సీని ఎమ్మెల్యే సంజీవరెడ్డి చొరవతో సివిస్సి గా అప్గ్రేడ్ చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని దీనికి తెలంగాణ వైద్య పరిషత్ సహకరిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగం రేణుక, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నవ్య, డాక్టర్ షర్ఫుద్దీన్, హెచ్ఈఓ యాదయ్య, సూపర్వైజర్ రమణంబాయి, హెల్త్ అసిస్టెంట్ సాయిలు, డాక్టర్లు సునీల్, కవిత, వసంత ఇతర స్పెషలిస్టు వైద్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ ఆర్థిక సహాయం



రేవల్లి, మార్చి 27 (జనంసాక్షి)

రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామానికి చెందిన గురగాళ్ళ నాగమ్మ, భర్త వెంకటయ్య అనారోగ్య కారణాలతో బుధవారం సాయంత్రం మృతి చెందింది. విషయం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ సభ్యులు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మృతురాలి భర్త వెంకటయ్యకు 5000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జి కురుమయ్య, కోశాధికారి రాజు, జనంసాక్షి రిపోర్టర్ శేఖర్, డీఎస్పీ రేవల్లి మండల అధ్యక్షులు బైండ్ల ఎల్లస్వామి, బీఆర్ఎస్ నాయకులు నర్సింహా, పెద్దరాములు, కాలనీ పెద్దలు బాలమష్యయ్య, చంద్రయ్య, చెన్నయ్య, యువకులు బుడ్డయ్య, అంజి, కుర్మయ్య, సాయి పాల్గొన్నారు.

## శ్రీ సాయి పాఠశాల .. విద్యార్థుల ప్రతిభ

పాపన్నపేట, మార్చి 26 (జనంసాక్షి) : తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్షల్లో శ్రీ సాయి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుండి 11 మంది విద్యార్థులు ఫిబ్రవరి 22 న ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. ఈఫలితాల్లో శ్రీ సాయి పాఠశాల నుండి మొదటి విడత జాబితాలో 11మంది విద్యార్థులు 5 వ తరగతి ప్రవేశానికి అర్హత సాధించారు. ఈవిజయం కోసం కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల యాజమాన్యం భాస్కర్, నరేష్,మహేష్,శివలు అభినందించారు. అలాగే నవోదయ కు శ్రీ సాయి పాఠశాల విద్యార్థిని వైష్ణవి ఎంపికైంది.



# శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం

### కేంద్రాన్ని ప్రారంభించిన శివలింగ వరప్రసాద్



న్యాల్ కల్, మార్చ్ 26, (జనం సాక్షి) : రబి పంటగా సాగు చేసిన శనగ పంటను కొనుగోలు చేసేందుకు అధికారులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. హద్నూర్, న్యాల్ కల్ సహకార సంఘాల ప్రత్యేకాధికారి శివలింగ వరప్రసాద్ గురువారం మండలంలోని హద్నూర్ సహకార సంఘంలో శనగ పంటను కొనుగోలు చేసేందుకు గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. సాగు చేసిన శనగ పంట వివరాలను స్థానిక వ్యవసాయ శాఖాధికారులకు సమాచారం అందించిన రైతుల నుండి ఎకరానికి 7 క్వింటాల మేర శనగ పంటను కొనుగోలు చేయనున్నట్లు ప్రత్యేకాధికారి తెలిపారు. పక్షం రోజుల్లో రైతుల ఖాతాలోకి జమ చేయనున్నట్లు తెలిపారు. రైతుల ముసుగులో ప్రైవేట్ వ్యాపారులు, వ్యక్తులు ఇతరుల రైతుల పేర్ల మీద శనగ పంటను కొనుగోలు కేంద్రానికి తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికార, విపక్ష పార్టీ శ్రేణులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, రాజ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, షబ్బీర్, సిబ్బంది సంతోష్, బసవరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## రూ:20 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

న్యాల్ కల్, మార్చ్ 26, (జనం సాక్షి) : జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోని రామతీర్థం గ్రామంలో రూ:20 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. గురువారం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి వార్డు సభ్యులతో కలిసి పనులను ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా సీసీ రోడ్లకు నోచుకోని పలు కాలనీలో పనులను ప్రారంభించడంతో కాలనీవాసులు అధికారులు, ప్రజా ప్రతినిధుల చొరవ పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, వార్డు సభ్యులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో కింద పడ్డ వ్యక్తి



అయిజ జనంసాక్షి : ఐజ మండలం ఈడుగనిపల్లె గ్రామంలో విద్యుత్ షాక్ గురై కింద పడడంతో విరిగిన వెన్నెముక. మండలంలోని ఈడిగోనిపల్లి గ్రామానికి చెందిన గొల్ల బడే సాబ్ తాను సాగుచేసిన పామాయిల్ పంటలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేసుకున్నాడు. ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఫీజు పోవడంతో బుధవారం ఏవీస్విచ్చు ఆఫ్ చేసి ఫీజు వేయడానికి రైతు బడేసాబ్ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఎక్కి ఫీజు వేస్తున్న క్రమంలో ఏవీ స్విచ్చు సరిగా పనిచేయని కారణంగా విద్యుత్ పాసై షాక్ కు గురై కిందకు పడ్డాడు. దీంతో పరిసర రైతులు విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు వెన్నెముక విరిగిపోయిందని అలాగే పక్కటె ముకలు విరిగిపోయా యని తెలిపారు. ప్రభుత్వ పరంగా బడేసాబ్ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేసిన ఎంపీడీఓ



కృష్ణ, మార్చి 26 (జనం సాక్షి): కృష్ణ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడు మాలలో గురువారం ఎంపీడీఓ విజయలక్ష్మి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు దండు శేఖర్ తో కలిసి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. స్టాక్ రిజిస్టర్,టేస్ట్ రిజిస్టర్, రైస్ రిజిస్టర్ లను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. వీరి వెంట గ్రామ సర్పంచు బాల రాజు,కార్యదర్శి రాజు ఉన్నారు.

# ఉమెన్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం



మాగనూర్ (జనం సాక్షి): ఉమెన్ డెవలప్మెంట్ సెంటర్‌ను గురువారం మాగనూర్ మండలంలోని కొల్పూర్ గ్రామంలో ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఉమెన్ డెవలప్మెంట్ సెంటర్ సెంటర్‌ను ప్రారంభించడం జరిగింది. మహిళలు వాళ్ళ కుటుమీషన్ నెరుచకొని వాళ్ళ కాళ్ళ మిద వాళ్ళు నిలబడాలని లక్ష్యంతో మిషన్ సెంటర్ ఓపెనింగ్ చెయడం జరిగింది. ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాగనూరు సిడిపిఓ సరోజన పాల్గొన్నారు. వారు మాట్లాడుతు మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు. మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా బాల్యవివాహాలు మూడు నమ్మకాలు ఆరోగ్య సమస్యల గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో ఆపరేషన్ మెర్సి ఇండియా ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినే టర్ హాజమ్మ, గ్రామ సర్పంచ్ ముద్దు రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ లింగం, మాగనూర్ కానిస్టేబుల్, మాజీ సర్పంచ్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపిటిసి లింగప్ప, కొల్పూర్ గ్రామ వార్డు సభ్యులు యశోదమ్మ, శిరీష, శంకరప్ప, బాలాజీ, గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ మండల కో ఆర్డినేటర్ శాంతప్ప, రెండు మండలల హెల్త్ వర్కర్స్, గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రతిభ

మక్తల్, మార్చి 26 (జనంసాక్షి)

పాలమూరు యూనివర్సిటీ ప్రకటించిన మొదటి సెమిస్టర్ రివల్యూషన్ ఫలితాలలో మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యంపిసి యస్ విద్యార్థిని కె అపూర్వ 9.84 గ్రేడ్ తో నారాయణ పేట జిల్లాలోనే మొదటి ర్యాంక్ సాధిం చింది. ఈ సందర్భంగా అపూర్వ ని కళా శాల ప్రిన్సిపాల్ ఈ. నారాయణ గౌడ్, అధ్యా పక బృందం ప్రత్యేకంగా అభినందించారు.



# జాతీయస్థాయి కార్యశాల బ్రోచర్ విడుదల



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 26(జనంసాక్షి):
బిజినపల్లి మండలం పాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఒకరోజు జాతీయస్థాయి కార్యశాల బ్రోచర్‌ను గురువారం కళాశాల ప్రాంగణంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి కార్యశాల చైర్మన్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాములు అధ్యాపక బృందంతో కలిసి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. పి. రాములు మాట్లాడుతూ, వచ్చే నెలలో నిర్వహించనున్న కీ.శే. పాలెం సుబ్బయ్య గారి శతజయంతి ఉత్సవాల సందర్భంగా పూర్వ విద్యార్థుల సహకారంతో సుబ్బయ్య దర్శనిక జీవితం -- పాలెం ప్రగతి పథానికి అంకితం అనే అంశంపై ఒకరోజు జాతీయస్థాయి కార్యశాల నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యశాల ద్వారా సుబ్బయ్య సేవలు, వారి ఆలోచనలు మరియు సమాజంపై వారి ప్రభావాన్ని విశ్లేషించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ జాతీయస్థాయి కార్యశాలకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు ముఖ్య అతిథిగా హాజరవుతుండగా, విశ్రాంత ప్రధాన ఆచార్యులు డా. ఆలేటి మధుసూదన్ రెడ్డి గౌరవ అతిథిగా పాల్గొననున్నారు. వీరి ప్రసంగాలు పాల్గొనేవారికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యశాలలో పాలెం సుబ్బయ్య గారితో అనుబంధం ఉన్నవారు, పూర్వ విద్యార్థులు, ఆచార్యులు, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, కవులు, అలాగే తెలుగు భాషపై ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. బ్రోచర్ విడుదల కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె. సుష్మ, లైబ్రేరియన్ డా. వర్కాల శ్రీనివాసులు, అధ్యాపకులు డా. నాగరాజు, శివ దొడ్ల, డా. రాధా కుమారి, డా. స్వప్న, డా. నాగలింగం, వెంకటేష్, రమేష్, ప్రవళిత, మహేశ్వర్ జి, యాదగిరి, మనోజ్ కుమార్, ప్రకాష్ బాబు, రాములు, స్వప్న సిబ్బంది పాల్గొన్నారు.




# క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం

మల్దకల్ మార్చి 26 (జనంసాక్షి)గద్వాల డిఎంహెచ్వో డాక్టర్ సంధ్య కిరణ్ మై ఆదేశాల మేరకు డాక్టర్.జి.రాజు ప్రోగ్రాం ఆఫీసర్ ఆధ్వర్యంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం మండల పరిధిలోని ఎద్దులగూడెం, కుర్తి రావులచెరువు, చర్లగార్లపాడు గ్రామాల్లో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి గురువారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో ఎక్స్రే క్యాంపు నిర్వహించారు.
హై రిస్క్ పాపులేషన్‌ను అనుమానితులకు ప్రత్యేక ఎక్స్రే పరికరము ద్వారా గ్రామ పంచాయతీ కార్యాలయము వద్ద నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఓల్డ్ టీబీ పేషెంట్స్‌హై రిస్క్ ఏరియాలో ఉన్నవారికి, రక్తపోటు డయాబెటిక్ ఉన్నవారికి గుర్తించి వారికి 78 ఎక్స్‌రే పరీక్షలు చేశారు. డాక్టర్ స్వరూపరాణి క్షేత్రస్థాయి సిబ్బందికి సూచనలు గ్రామపరిధిలో ఉన్న మొదట టీ బి అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలన అనుమానితులను గల్ల పరీక్షలు ఎక్స్రే పరీక్షలు చేపించి వారికి తగిన చికిత్సలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పిడాక్టర్ పూజ, సిహెచ్‌ఓ వెంకటస్వామి, సూపర్వైజర్,శ్రీధర్,ఏఎన్ఎంలు హుస్సేనమ్మ, సుజాత,హెల్త్ అసిస్టెంట్లుజయరాం, దేవన్న,ఆశాకార్యకర్తలు,టిబి అలర్ట్ ఇండియా వెంకటేష్, ఉదయ్ పాల్గొన్నారు.

# జూలపల్లి ఫారెస్ట్ జీవులగడ్డ మొక్కలపై గ్రామస్తులు ఆరోపణ..





మహమ్మదాబాద్,మార్చి 26 జనంసాక్షి :
మండలంలోని జూలపల్లి జీవులగడ్డ అడవిలో 2023 లో,ఈజీఎస్ కింద 3వేల,మొక్కలు నాట్యము అని జూలపల్లి గ్రామస్తులు తెలిపారు.
ఆ మొక్కలను ఫారెస్ట్ అధికారులు మొక్కలను కొట్టి నిప్పుతో,అంటివేశారని గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులపై ఆరోపణలు రాగా.. గురువారం నాడు ఫారెస్ట్ రేంజర్ అబ్దుల్ హై,డిప్యూటీ రేంజర్ రాఘవేందర్,ను జనంసాక్షి పత్రిక వివరణ కోరగా మేము ఎలాంటి చెట్లు కొట్టి వేయలేము పిచ్చి మొక్కలకు భూమిలో ఉండిపోయిన వేర్లు బుడాళ్లకు మాత్రమే నిప్పు అంటించాం అని అన్నారు. అక్కడ ఎలాంటి 3వేల,లేవు అక్కడ ఉన్న కొన్ని మొక్కలు అలాగేనే ఉంచాము.అని అన్నారు.

# చేర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఆరేళ్ళ వీరమల్లయ్య

చేర్యాల (జనంసాక్షి) మార్చి 26 : చేర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆరేళ్ళ వీరమల్లయ్య రెండవసారి ఎన్నికయ్యారు. గురువారం స్థానిక చేర్యాల కోర్టులో ప్రధాన ఎన్నికల నిర్వహణ అధికారిగా బూరుగు యాదగిరి, సహాయ ఎన్నికల అధికారిగా నల్లగొండ సంతోష్ వ్యవహారించారు. అధ్యక్ష పదవి ఎన్నికల్లో సమీప అభ్యర్థి భూమిగరి మనోహర్ పై అధ్యక్షులుగా ఆరేళ్ళ వీరమల్లయ్య గెలుపొందారు. ఉపాధ్యక్ష పదవికి సమీప అభ్యర్థి తాటికొండ ప్రణీత్ పై కాటం సురేందర్ గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా మెరుగు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శి పదవికి సమీప అభ్యర్థి పర్వతం రాములుపై పొన్నం సురేష్ కృష్ణ గెలుపొందారు. కోశాధికారిగా గుస్క వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహిళా కార్యదర్శిగా కె. సౌమ్య ఎన్నికయ్యారు. తమ ఎన్నికకు సహకరించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ



సందర్భంగా చేర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరేళ్ళ వీరమల్లయ్య మాట్లాడుతూ.. చేర్యాల కోర్టు ఏర్పాటులో న్యాయవాదుల పాత్ర మారువలెనిదని త్వరలోనే చేర్యాల కోర్టుకు రెగ్యులర్ న్యాయమూర్తి నియామకం అయే అవకాశం ఉందని అన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం, నియోజకవర్గం ఏర్పాటు కోసం తమ వంతు కృషి చేస్తామని అన్నారు.



# ఖానాపూర్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

మక్తల్, మార్చి 26 (జనంసాక్షి)
మండల పరిధిలోని యం.పీ.యు.పీ.ఎస్ ఖానాపూర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గా రేణుక, డీఈవోగా అవంతి, ఎంఈఓగా అనిల్ కుమార్, జిహెచ్‌ఎంగా కావేరి, పాఠశాల హెచ్‌ఎంగా యు.అవినాష్, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వాళ్ల విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ యం మారుతి, స్కూల్ చైర్మన్,టీచర్లు స్వాతి, నర్సప్ప, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయస్వామి హుండీ లెక్కింపు

- ఆదాయం 6,17,220 రూపాయలు



ఊర్కొండ మార్చి 26, (జనం సాక్షి) : మండల పరిధిలోని ఊర్కొండపేట శ్రీ పబ్బాతి ఆంజనేయ స్వామి ఆలయం హుండీ లెక్కింపు గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వీనాదరి, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. 81 రోజులకు గాను స్వామివారి హుండీ ఆదాయం 6, లక్షల 17, వేల 220 రూపాయలు వచ్చినది. ఇట్టి ఆదాయంను బ్యాంక్ నందు జమపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, అధికారులు భక్తులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- జేఏసీ చైర్మన్ వకులాభారణం నర్సయ్య పంతులు
- అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్లిన జేఏసీ నాయకులు

చేర్యాల (జనంసాక్షి) మార్చి 26 : చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గురువారం జేఏసీ తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఛలో అసెంబ్లీకి తరలి వెళ్లిన జేఏసీ నాయకులను పోలీసులు అడ్డుకొని చేర్యాల రెవెన్యూ డివిజన్ అఖిలపక్ష పోరాట సమితి జేఏసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య పంతులుతో పాటు పలు పార్టీల నాయకులను పోలీసులు అరెస్టు చేసి హైదరాబాదులోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ నర్సయ్య పంతులు మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రి అధికారంలోకి రాకముందు ఎన్నికల బహిరంగ సభలో అధికారంలోకి రాగానే చేర్యాలనే రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తామని చేర్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి హామీలను తుంగలో తొక్కారని ఆందోళన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లాలోని చేర్యాలలో నాలుగు మండలాలు, ఒక మున్సిపల్, రెండు మండలాలు రెవెన్యూ డివిజన్ సిద్దిపేటలో, మద్దూరులో రెండు మండలాలు హుస్నాబాద్ లో, జనగామ అసెంబ్లీ, భువనగిరి పార్లమెంటులో, వ్యవసాయ శాఖ గజ్వేల్ కు, చేర్యాల 4 మండలాలను ఇష్టం వచ్చినట్లుగా కలిపి చేర్యాల ఆస్తిత్వం కోల్పోయే విధంగా చేశారని అన్నారు. ఎంతో చరిత్రాత్మక నేపథ్యం కలిగిన చేర్యాల ప్రజలు అగమ్య గోచర పరిస్థితిలలో కొట్టుమిట్టడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేర్యాలను వెంటనే రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో



## గ్రామాల సమగ్ర అభివృద్ధి మా లక్ష్యం

భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, పంచాయతీరాజ్ డిఈ సురేష్, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, బాల్ రెడ్డి, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత



రేవల్లి, మార్చి 27 (జనంసాక్షి) : అక్రమ అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసిన ఘటన రేవల్లి మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై రజిత తెలిపిన వివరాల మేరకు నాగర్ కర్నూల్ కు చెందిన కాశీమ్ తండ్రి యూసుఫ్ బుధవారం రాత్రి ఎలాంటి అనుమతులు లేకుండా నాగపూర్ నుండి ఇసుకను నాగర్ కర్నూల్ కి తన డ్రైవరు భాస్కర్ ను పంపించి టీ ఎస్ 31 టీ 4019 నంబర్ గల ట్రాక్టర్ లో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా రేవల్లి మండల పోలీసులు పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్టు రేవల్లి మండల ఎస్సై రజిత తెలిపారు.

# కల్వకుర్తిలోబస్సు టైర్ కిందపడి వ్యక్తికి తీవ్ర గాయాలు


కల్వకుర్తిరూరల్,మార్చి26,జనంసాక్షి: నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో గోరరోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న ఘటన జరిగింది.వివరాలు కల్వకుర్తి పట్టణంలో ని మహబూబ్నగర్ చౌరస్తా వద్ద గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.వ్యక్తి బస్సు దిగే క్రమంలో ప్రమాదవశాత్తువెనక టైరుకింద పడటంతో కాలు పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. ఊరుకొండపేట గ్రామానికి చెందిన యేసు అనే వ్యక్తి కల్వకుర్తిలో మహబూబ్నగర్ వెళ్లే బస్సు అనుకొని పొరపాటున దేవరకొండ బస్సు ఎక్కాడు,బస్సు మహబూబ్నగర్ వెళ్లటం లేదని గమనించి వెంటనే బస్సు దిగే ప్రయత్నం చేయగా ప్రమాదవశాత్తు బస్సు వెనక టైర్లు కాలు పైనుంచి వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగింది.

## వరిగుంతం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జనరల్ బాడీ సమావేశం



కొల్చారం, మార్చి 26, (జనం సాక్షి): కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో సొసైటీ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈవో మాట్లాడుతూ సొసైటీలో రూ.1 కోటి 18 లక్షలు బ్యాలెన్స్ ఉందని తెలిపారు. అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సొసైటీలో ప్రతి ఒక్క నెంబర్ సబ్సిడీ పైన వాహనాలు కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు. వాహనాలకు సబ్సిడీ ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు వస్తున్నాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సీఈఓ రాములు మాజీ సొసైటీ చైర్మన్ చిన్నారపు ప్రభాకర్, నర్సింలు ,ముత్యం గారి సంతోష్ కుమార్ , కొల్చారం మండల గౌడ సంఘం ఉపాధ్యక్షులు భూతిపురం శేఖర్ గౌడ్, సర్పంచ్ పుట్లగళ్ల మోహన్, ఉపసర్పంచ్ బాంచె వీరేశం,కొల్చారం గోవర్ధన్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేశం గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ ఆంజనేయ తైలవర్ణ చిత్రపటం చిత్రీకరణ



సంగారెడ్డి, మార్చు 26 (జనం సాక్షి) శుక్రవారం జరగనున్న శ్రీరామనవమి పురస్కరించుకొని గురువారం సదాశివాపేట పట్టణానికి చెందిన మునిపల్లి మండలంలోని పెద్ద గోపులారం పాఠశాల ఉపాధ్యాయురాలు అనురాధ 24”ఐ 36” కాన్వాస్ బోర్డు పైన శ్రీ సీతారామ ఆంజనేయ తైలవర్ణ చిత్రపటం చిత్రీకరించారు.

# ఫలించిన అడ్వకేట్ల న్యాయ పోరాటం

### న్యాయాన్ని రక్షించే న్యాయవాదులకు ఇకపై రక్షణ

### న్యాయవాదుల ప్రొటెక్షన్ బిల్లు ఏర్పాటుకు కృషిచేసిన న్యాయవాదులకు కృతజ్ఞతలు

### నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్రీనివాస్ గౌడ్



జనం సాక్షి మార్చి 26 నర్సాపూర్ ఫలించిన అడ్వకేట్ల న్యాయ పోరాటంమని నర్సాపూర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు ఆమోదం కోసం రాష్ట్రవ్యాప్తంగా న్యాయ వాదులందరూ అలుపెరుగని న్యాయ పోరాటం చేసి,న్యాయవాదుల పైన జరుగుతున్న హత్యలు అక్రమాలను నిర్మూలించడం కోసం, న్యాయవాదుల పైన జరుగుతున్న దాడులను చట్టంలో తీవ్రంగా పరిగణిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదులకు ఆత్మ రక్షణ కోసం న్యాయవాదుల ప్రొటెక్షన్ బిల్లు ఏర్పాటు చేయాలని అనేక పోరాటాల ఫలితంగా గురువారం ప్రభుత్వం ద్వారా అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు ఆమోదం పొందడంపై కృషి చేసిన ప్రతి ఒక్కరికీ నర్సాపూర్ సీనియర్ న్యాయవాది, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్రీనివాస్ గౌడ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క న్యాయవాదికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు,ఇకపై అడ్వకేట్లను బెదిరించడం, గాయపరచడం వంటి చర్యలపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు కానున్నాయని అన్నారు.అలాగే వారి ఆఫీసులు,ఆస్తులపై దాడులు చేసే వారిపై కఠినమైన శిక్షలు అమలు చేయబడతాయని న్యాయవాదుల భద్రత,గౌరవం కోసం ఇది ఒక కీలక విజయంమని ఆనందం వ్యక్తం చేశారు

# టిపిసిసి ఇన్చార్జిని కలిసిన కాటా



అమీన్పూర్, మార్చి 26(జనం సాక్షి) టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని పటాన్చెరు నియోజకవర్గం ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ శివానందం మరి కొంతమందితో కలిసి ఆయనను కలిశారు. ఈ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గం లోని పరిస్థితులను మహేష్ కుమార్ గౌడ్ కి వివరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించబడిన శివానందం మహేష్ కుమార్ గౌడ్ కి శాలువాతో సన్మానం చేశారు. ఆయనను కలిసిన వారిలో సుధాకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## మంత్రి ఆదేశాలతో వేగం పుంజుకున్న అభివృద్ధి పనులు



నర్వ మార్చి 26(జనంసాక్షి ):- నర్వ మండలంలో పాలు గ్రామాలలో మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్ల పనులు జోరందుకున్నాయి మంత్రి ఆదేశాల మేరకు మక్తల్ నియోజకవర్గం నర్వ మండల పరిధిలో సీపూర్ గ్రామంలో దాదాపు 50 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ చేతుల మీదుగా, నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో,ఏఎంసి వైస్ చైర్మన్,డి కృష్ణారెడ్డి,డీసీసీ జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి గంగాధర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పి అశోక్ గౌడ్,వివిధ గ్రామాల సర్పంచులు,వార్డ్ మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు,మండల కాంగ్రెస్ నాయకులు,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



నంగునూరు, మార్చ్ 26,( జనం సాక్షి) నంగునూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వానరాశి సోనీ(ట్రాన్స్ జెండర్) మృతి చెందిన విషయం తెలుసుకొని, ఇట్టి విషయాన్ని మాజీ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశానుసారం పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు 10,000 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. నంగునూరు గ్రామ సర్పంచ్ సానాదుల బాల పోచయ్య , జైపాల్ రెడ్డి ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్ సిరికొండ మణి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉల్లి మల్లయ్య కోల సతీష్ గౌడ్ , చింతల కిష్టయ్య, తుపాకుల దుర్గేశం బడే రాజయ్య , దేవులపల్లి రాజేందర్ బిఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య



కల్వకుర్తిరూరల్,మార్చి 26,(జనంసాక్షి): తన భార్య అన్న చేసిన ప్రేమ వివాహం ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది.అమ్మాయి తరఫు బంధువుల బెదిరింపులు,దాడికి భయపడి ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంపంజుగుల గ్రామానికి చెందిన ఆంట్రి బాలస్వామి (24) అనే యువకుడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి నాలుగేళ్ల క్రితం శ్రీవాణితో వివాహం జరిగింది, వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే, శ్రీవాణి అన్న అయిన కడారి మల్లేష్ (తాడూరు గ్రామం), అదే గ్రామానికి చెందిన ఒక యువతిని ప్రేమించి ఊరు విడిచి వెళ్లిపోయాడు.ఈ విషయంలో అమ్మాయి తరఫు బంధువులైన జాజాల మల్లేష్, జాజాల సాయిబాబు, జెసిబి బాలు, మరికొందరు కలిసి బాలస్వామి కుటుంబంపై కక్ష పెంచుకున్నారు. అర్ధరాత్రి వేళ దాడి.. తీవ్ర బెదిరింపులుఈ నెల 22వ తేదీ అర్ధరాత్రి 1 గంట సమయంలో నిందితులు పంజుగుల గ్రామంలోని బాలస్వామి ఇంటిపై దాడి చేశారు. నిద్రపోతున్న వారిని లేపి, శ్రీవాణి తండ్రి (కడారి పర్వతాలు) పై చేతులతో దాడికి దిగారు. “మా అమ్మాయి ఎక్కడుందో చెప్పకపోతే పెట్రోల్ పోసి తగలబెడతాం..నిన్ను కూడా చంపేస్తాం”అంటూ బాలస్వామిని బూతులు తిడుతూ తీవ్రంగా బెదిరించారు. పొలంలో విగతజీవిగా..ఈ బెదిరింపుల నేపథ్యంలో, భయం భయంగా గడుపుతున్న శ్రీవాణి గురువారం ఉదయం పోలీసులను ఆశ్రయించేందుకు తాడూరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.

ఆమె స్టేషన్‌లో ఉండగానే, గ్రామస్తుడు కొండల్ రెడ్డి ఫోన్ చేసి.. బాలస్వామి తమ పొలంలోని పశువుల దొడ్డిలో ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడని సమాచారం అందించారు. దీంతో ఒక్కసారిగా ఆ కుటుంబం దిగ్భ్రాంతికి లోనైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కల్వకుర్తి ఎస్సై-2 రాజశేఖర్, ఘటనపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# రామ నవమి ఉత్సవాలకు ముస్తాబు



పెద్ద శంకరంపేట మార్చి 26 (జనం సాక్షి) శ్రీరామనవమి పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లోని శ్రీ రామాలయంలో సీతారాముల కళ్యాణం మహోత్సవానికి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.. ఆలయ ప్రాంగణం కళ్యాణమంటపం పెళ్లి పందిరి రంగురంగుల విద్యుత్ దీపాలతో రామాలయాన్ని అందంగా అలంకరించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించడానికి అన్ని విధాలుగా ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు వివరించారు. సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని తిలకించడానికి పెద్ద శంకరంపేట తో పాటు పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి రానున్నారు. భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు శ్రీ రామ నవమి వేడుకలు





కోహెడ మార్చి 26 (జనంసాక్షి): మండలం లోని తీగలకుంటపల్లి ప్రభుత్వ పాఠశాల లో శ్రీ రామ నవమి ని పురస్కరించుకొని ముందస్తు గా శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ రాముడు గా ఇట్టిరెడ్డి అఖిల్ ,సీత గా స్నేహ హర్షిత లక్ష్మణు డిగా రిత్విక్ రాగుల, హనుమ ంతుడు యశ్వంత్ జాలిగాం తదితరులు వేసిన వేష ధారణ గ్రామస్తులను విశేషంగా ఆకర్శించారు.

## ముస్తాబైన చింత గుట్ట గరుడ ఆంజనేయ ఆలయం








నంగునూరు, మార్చ్ 26 (జనం సాక్షి) సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని తిమ్మాయిపల్లి, కోనాయిపల్లి , కొండపాక మండలం లోని బందారం మూడు గ్రామాల శివారులో వెలసిన శ్రీ గరుడా ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం రోజు శ్రీరామ నవమి పురస్కరించుకొని శ్రీ సీతా రామబి రాముల కళ్యాణం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. సీతారాముల కళ్యాణం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ వేడుకకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మూడు గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్త బెజగం నర్మద- రవీంద్ర ప్రసాద్ కోరారు.

**తెలంగాణలోని అతిపెద్ద 74 అడుగుల గరుడ ఆంజనేయ విగ్రహం**

ఈ ఆలయం లో ప్రత్యేకంగా తెలంగాణలోని మొట్టమొదటి 74 అడుగుల హనుమాన్ విగ్రహం నిర్మించి 1 సంవత్సరం క్రితం ప్రాణప్రతిష్ట చేయడం జరిగింది. ఈ చింతగట్టు గరుడా ఆంజనేయ ఆలయం సిద్దిపేట జిల్లాలో నే ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధి పొందింది . తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామిని దర్శించడం జరుగుతుంది. కోరిన కోరికలు తీర్చే ఆలయంగా ప్రసిద్ధి పొందింది. ఈఆలయంలో శ్రీ గరుడ ఆంజనేయ స్వామి తోపాటు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, కూడా బండ సొరికేలో వెలవడం జరిగింది. ఈ ఆలయంలో పూర్వం రోజుల్లో మునులు తపస్సు చేసే వారని గ్రామ పెద్దలు చెప్పుకుంటారు. ఈ ఆలయానికి క్షేత్ర పాలకునీ గా 18 అడుగుల నాగుపాము ప్రతి అమావాస్య, పౌర్ణమికి ఆలయ ప్రాంగణంలోకి రావడం జరుగుతుందని గ్రామ ఆలయ పెద్దలు చెప్తుంటారు.

## సీతారాముల కళ్యాణానికి ముస్తాబైన బుద్దారం గండి దేవాలయం

రేవల్లి, మార్చి 27 (జనంసాక్షి) శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోపాలపేట మండలంలోని బుద్దారం గ్రామంలో గల గండి



అభయాంజనేయ స్వామి వారి సన్నిధిలో సీతారాముల కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. శుక్రవారం శ్రీ రామ నవమి సందర్భంగా దేవాలయంలో ఉదయం 06 గంటలకు సీతా రామచంద్ర స్వామి వారికి అభిషేకం, 11 గంటలకు స్వామి వారికి పట్టువస్త్రాలతో సమర్పణ,12:05 నిమిషాలకు సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంతో పాటు 01 గంటలకు అన్నదానం కార్యక్రమం, సాయంత్రం 06 గంటలకు రథోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని కార్యనిర్వహణ అధికారి రామేశ్వర శర్మ, జూనియర్ అసిస్టెంట్ నాగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## వైభవంగా ధ్వజస్థంభ వార్షికోత్సవం



పాపన్నపేట, మార్చి 26 (జనంసాక్షి) : ధ్వజస్తంభ ప్రథమ వార్షికోత్సవం,శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. గురువారం మండల కేంద్రం పాపన్నపేట లోని (పాతూరు) వెంకటేశ్వర ఆలయంలో అర్చకులు విశ్వనాథం శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి,ధ్వజ స్తంభంకు విశేష పూజలు చేశారు.సుదర్శన యాగం,పూర్ణాహుతి నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుక ను కనులారా వీక్షించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ నిర్వహించారు.

## ధర్మ సంస్థాపకుడు శ్రీరాముడు

జడ్చర్ల, మార్చి 26 (జనంసాక్షి): శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని జడ్చర్ల పట్టణంలోని, మండల పరిధిలోని ప్రధాన దేవాలయాలన్నీ భక్తుల రాకకోసం సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. కావేరమ్మపేట లోని శ్రీ అంబ భవాని దేవాలయం, రామ మందిరం, హౌసింగ్ బోర్డ్ కాలనీ రామాల యంలో సీతారాముల కల్యాణాన్ని తిలకించేం దుకు భక్తులకు వీలుగా పందిళ్లు, చలువ కేంద్రాలను ఏర్పాటు చేశారు. విజయనగర్ కాలనీ సాయిబాబా ఆలయంలో, పాత బజార్‌లోని శివాలయం, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా దర్శన ఏర్పాట్లు పూర్తి చేశారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీలు సిద్ధమయ్యాయి.



# పెద్దపల్లిలో పోలీస్ పికెట్

**- రాములోరి పెళ్లి నెలకొన్న సందిగ్ధత**

**- మా ఆధ్వర్యంలోనే శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహించాలంటూ**

**- తాజా సర్పంచ్,మాజీ సర్పంచ్ ల మధ్య వాదన**

**- జిల్లా స్థాయి అధికారుల వద్దకు వెళ్లిన తెగని పంచాయతీ**



మల్దకల్ మార్చి 26 (జనం సాక్షి) శ్రీసీతారాముల వారి కళ్యాణోత్సవం శుక్రవారం సందర్భంగా మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలో ముందస్తుగా పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు.సాధారణంగా గ్రామాల్లో శ్రీసీతారాముల కళ్యాణం వంటి పవిత్రమైన కార్యక్రమాలను ఊరి పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనవాయితీ. అయితే, ఇక్కడ ప్రస్తుత సర్పంచ్ (తాజా సర్పంచ్) మాజీ సర్పంచ్ మధ్య ఈ విషయంలో వివాదం తలెత్తడం దురదృష్టకరం. అధికారులు జోక్యం చేసుకున్న రాములోరి పెళ్లి పై సందిగ్ధత నెలకొంది. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో వివాదాలు జరగడం వల్ల గ్రామ వాతావరణం దెబ్బతినడమే కాకుండా, భక్తుల మనోభావాలు కూడా దెబ్బతింటాయి. పోలీసులు లేదా స్థానిక అధికారులు జోక్యం చేసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సామరస్యంగా ముగించడం శ్రేయస్కరం, స్వామివారి కళ్యాణం అనేది ఊరి క్షేమం కోసం చేసేది. అక్కడ “నేను” అనే అహంకారం కంటే “మనం” అనే సమిష్టి తత్వం ముఖ్యం అని ఇరువర్గాలకు నచ్చజెప్పి పెద్దమనుషులు మధ్యవర్తిత్వం వహించడం ఉత్తమం.ఈ కళ్యాణోత్సవం పై అధికారులు కూడా చేతులెత్తేశారు.

## ఇసుక కావలసినవారు యాప్ ద్వారా తీసుకోనవలెను


**- తహసిల్దార్ శ్రీనివాస చారి**




కొల్చారం, మార్చి 26, (జనం సాక్షి): జిల్లా కలెక్టర్ సూచనల మేరకు గురువారం సాయంత్రము 7 గంటలకు మండలములో గల ఇసుక రీచ్లు కొంగోడు, తుక్కాపూర్ ప్రాంతాములలో పరిశీలించడం జరిగిందని తహసిల్దార్ శ్రీనివాస చారి తెలిపారు. ఇసుకను దొంగతనముగా ట్రాక్టర్ల ద్వారా కానీ తిప్పర్ల ద్వారా అనుమతి లేకుండా తీసుకోవడము నేరము ఎవరికైనా ఇసుక అవసరం గల వారు నేరుగా తహసీల్దార్ కానీ, సంబంధిత పంచాయతీ సెక్రటరీని కలిసి ప్రభుత్వాము ప్రవేశ పెట్టిన ఇసుక యాప్ ద్వారా తీకోవడానికి అవకాశాము ఆయన అన్నారు.ఎవరైన ఇసుక అవసరం గల వారు సంబంధిత అధికారులు ద్వారా మాత్రమే ఇసుక పొందాలన్నరు. అధికారులతో సంప్రదించకుండా అక్రమంగా ఇసుక పొందాలని చుస్తే కఠిన చర్యలు తీసుకొనిబడునని తహసిల్దార్ శ్రీనివాస చారి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకాలపాలపై సమాచారం ఇవ్వాలని కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినొద్దిన్ ప్రజలను కోరారు.

## కొల్చారం గ్రామంలో తై బజార్ వేలం

కొల్చారం, మార్చి 26, (జనం సాక్షి): కొల్చారం గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ సెక్రటరీ అంజయ్య పంచాయతీ పాలకవర్గం సమక్షంలో తై బజార్ వేలాన్ని సూచనల మేరకు నిర్వహించారు. వేలంపాటలో 55000 రూపాయలకు కొల్చారం గ్రామానికి చెందిన ఎర్రోళ్ల శ్రీనివాస్ దక్కించుకున్నారు. వేలంపాటలో ఏడుగురు పాల్గొన్నారు. 2026 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2027 మార్చి31 తేదీ వరకు తై బజార్ వసూలు చేసుకోవచ్చు.ఈ కార్యక్రమంలో కారోబార్ వడ్ల ప్రభాకర్ ,ఉపసర్పంచ్ కోరంపల్లి రాణి గోపి కృష్ణ, వనమాల రాణి శ్రీధర్, చింతల లక్ష్మీ కృష్ణ ,గడ్డం హేమలత యాదగిరి, నేరెళ్ల సత్యనారాయణ, షేకులు, డాక్టర్ బాలరాజు ,యాదగిరి, ప్రవీణ్ భాగేష్ ,దేవన్న గారి ప్రశాంత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## అండర్‌గ్రౌండ్ నాలాల పైప్ లైన్ ఏర్పాటు



చౌటకూర్, మార్చి 26 (జనం సాక్షి): మండలం కేంద్రంలోని సుల్తాన్పూర్ గ్రామంలో అండర్‌గ్రౌండ్ నాలా పైప్‌లైన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చంటి గీత రాణి రమేష్ మాట్లాడుతూ, మెయిన్ రోడ్డు పక్కన ఉన్న మార్కెట్‌కు గతంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతనంగా ఎనికైనా తర్వాత గ్రామ సర్పంచ్ కొత్త నాలాలు వేస్తున్నందున మార్కెట్ మరింత అభివృద్ధి కానుంది చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు మార్కెట్ ఎంతో ఉపయోగ పడుతుంది. అదేవిధంగా రోడ్డు కూడా వెడల్పు అవుతుందని దీనివల్ల రైతులు పొలాలకు వెళ్ళడానికి పక్కన వున్నా గ్రామాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికీ మేలు జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంటి గీత రాణి రమేష్, ఉపసర్పంచ్ మహేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,చిన్నారెడ్డి, మేత ప్రభు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా జనార్ధన్ రెడ్డి



మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 26 (జనం సాక్షి): మెదక్ జిల్లా బార్ అసోసిసియేషన్ ఎన్నికలు గురువారం రసవత్తరంగా సాగాయి. ఈ పోటీలో అధ్యక్షులుగా పోటీలో నిలుచున్న లయన్ కె. జనార్దన్ రెడ్డి కి 71 రాగా, మర్కంటి రాములుకు 14 ఓట్లు రావడంతో జనార్ధన్ రెడ్డి ప్రత్యర్థి అభ్యర్థిపై 57 ఓట్ల మేజార్టీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి శిరిగె ప్రభాకర్ పేర్కొన్నారు.ఉపాధ్యక్షులుగా ఎస్. శోభన్ గౌడ్, జనరల్ సెక్రేటరీగా శ్రీపతి రావు, జాయింట్ సెక్రేటరీగా వేణుగోపాల్ చారి, లైబ్రరీ సెక్రేటరీగా ధరావత్ రమేశ్, ట్రెజరర్ నర్సింలు, స్పోర్ట్స్ రవి గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా మమత, మంజుల, ఆరీఫ్ హుస్సేన్, కె.ఎన్.ఎన్. దత్, బి. ప్రశాంత్ లు ఎన్నికైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా గెలిచిన లయన్ జనార్దన్ రెడ్డికి బార్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు.

## బసంతపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

న్యాల్ కల్, మార్చి 26, (జనం సాక్షి) : పేదలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో మండలంలోని బసంతపూర్ గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హైదరాబాద్ లోని మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ గ్రామ సర్పంచ్ బి.విజయలక్ష్మి ప్రారంభించారు. శిబిరానికి హాజరైన పలువురికి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. శాస్త్ర చికిత్సలు అవసరమయ్యే రోగులకు ఉచితంగా శాస్త్ర చికిత్సలు చేయనున్నట్లు క్యాంపు నిర్వాహకులు వెంకట్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ శాదాన్, డాక్టర్ శాన్ని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి ప్రహరీ గోడను కూల్చివేత

### ఆందోళనకు దిగిన మాజీ సర్పంచ్ పుష్పలత శ్రీశైలం యాదవ్



తూప్రాన్ మార్చి 26 (జనం సాక్షి): డ్రైనేజీ కూడా పై ఇంటి ప్రహరీ గోడ నిర్మాణం చేశారని నిరాధార ఆరోపణలతో మాజీ సర్పంచ్ పుష్పలత శ్రీశైలం యాదవ్ ఇంటి ప్రహరీ గోడను పంచాయతీ సిబ్బంది కూల్చివేయడంతో కుటుం బీకులు గ్రామస్తులు ఆందోళనకు దిగిన సంఘ టన మండలంలోని నాగులపల్లి గ్రామంలో జరిగి ంది. మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్ పుష్పలత శ్రీశైలం యాదవ్ గ్రామస్తులతో ఆందోళన దిగారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో తమను పోటీ నుండి తప్పుకోవాలని బెదిరించారని ఓడినప్పటినుంచి సర్పంచ్ శ్రీలత శ్రీనివాస్ రెడ్డిలు తమ మీద కక్ష పెట్టుకున్నారని ఆరోపించారు. తన సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకున్నానని డ్రైనేజీ పక్కనుండి ప్రహరీ గోడ నిర్మిస్తే డ్రైనేజీ పైన కట్టావని పంచాయతీ సెక్రెటరీ సంతోష్ కూల్చి వేశారని ఆరోపించారు. డ్రైనేజీ పైన కట్టలేదని కట్టినట్లు నిరూపించాలని శ్రీలత శ్రీశైలం యాదవ్ ఆరోపించారు. విషయంపై ఫోన్ చేసినా ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడని తెలిపారు. డ్రైనేజీ పైన తాము కట్టినట్టుగా నిరూపించాలని గ్రామస్తులతో ఆందోళన దిగారు. డ్రైనేజీ పైన కట్టిన వారి ఇంటిని కూల్చక, కట్టిన వాటిని కూల్చడం కక్ష పూరిత చర్యాని అన్నారు. గతంలో నోటీసు ఇచ్చినప్పుడు సెక్రెటరీ సంతోష్ సంప్రదించగా ఐదు లక్షలు డిమాండ్ చేశారని చెప్పారు. ఏమైనా మాట్లాడితే ముఖ్యమంత్రి వద్ద మా బంధు వు పని చేస్తున్నారని అతని ద్వారా మీకు ఏమైనా చేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు ,ఆర్డీవోకు గ్రామస్తులతో కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు శ్రీశైలం యాదవ్ తెలిపారు. సర్పంచ్ శ్రీలత శ్రీనివాస్ రెడ్డి సెక్రెటరీ సంతోష్ ను కలిసి గ్రామ అభివృద్ధి చేయాల్సింది పోయి తాను చెప్పినట్లు వినాలంటూ గ్రామస్తులను బెదిరిస్తున్నారని ఆరోపించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



శివ్వంపేట మార్చి 26 జనంసాక్షి :శివ్వంపేట మండలం లింగోజీగూడ గ్రామంలో అనారోగ్యంతో గురువారం మరణించిన దొంతి మల్లేష్ కుటుంబానికి మాజీ జడ్పీటీసీ పబ్బా మహేశ్ గుప్తా బాధిత కుటుంబానికి తనవంతు సహాయంగా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ బాసంపల్లి అమృత అశోక్ గౌడ్ చేతులమీదుగా అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ అమృత అశోక్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తన యొక్క సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తూనే, బాధిత కుటుంబానికి ఆర్థికంగా బాసటగా నిలవడం చాల సంతోషం గా ఉందాన్నారు.

ఆపద సమయంలో అండగా ఉంటున్న మాజీ జడ్పీటీసీ మహేశ్ గుప్తా కు లింగోజీగూడ గ్రామస్థుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దొంతి పోచమ్మ లక్ష్మణ్,బాసంపల్లి అరవింద్ గౌడ్, చెన్నాపురం నర్సిములు, మొలుగు నర్సిములు, దొంతి లక్ష్మీనారాయణ,రాయిని పాండు,దొంతి శ్రీనివాస్, నాగ్యారి ఆంజనేయులు,రాయిని రాజు,మాల కిష్టయ్య, వార్డుసభ్యులు చింతల పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి మరణంపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి



### - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు - మైసగళ్ల బుచ్చేంద్ర

హత్నూర, మార్చి 26 (జనం సాక్షి) అనుమానాస్పదంగా మృతి చెందిన నాయికోటి ప్రభు కిరణ్ మరణంపై సంబంధిత పోలీసు శాఖ సమగ్ర దర్యాప్తు చేపట్టి నిజానిజాలను నిగ్గు తేల్చాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మైసగళ్ల బుచ్చేంద్ర విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ బృందం గురువారం మండలంలోని లింగాపూర్ గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబీకులను పరామర్శించారు. ప్రభు కిరణ్ మరణంపై గ్రామంలో పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయని వారన్నారు. దాడి చేసిన ఆనవాళ్లు యువకుడి మృతదేహంపై కనిపించాయని వారు ఆరోపించారు.పోస్టుమార్టం నివేదిక,ఫోరెన్సిక్ ఎవిడెన్స్ సేకరణలో పోలీసులు నిష్పక్షపాత ధోరణి కనబర్చి బాధితులకు సమగ్ర న్యాయం చేయాలని వారు కోరారు. మృతుడు దళితుడు అనే కారణంతో విచారణ లోపభూయిష్టంగా గాకుండా చట్టబద్ధంగా ఉండాలని వారు విజ్ఞప్తి చేశారు.బాధిత కుటుంబీకులకు అండగా నిలబడుతామని వారు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు గంధగల్ల వీరయ్య,కొర్పోల్ శ్రీహరి,పొట్లగల్ల శంకర్ తదితరులు ఉన్నారు.

## నేడుశ్రీ పట్టాభిసీతా రామచంద్ర స్వామి కళ్యాణం



మల్దకల్ మార్చి 26 (జనంసాక్షి) మండల పరిధిలోని తాటికుంట గ్రామంలో శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో శు క్రవారం మధ్యాహ్నం12-05 ని.లకు అబి జిత్ లగ్నం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి క ళ్యాణ మహోత్సవము నిర్వహిస్తున్నట్లు ఆల య చైర్మన్ పెద్దరెడ్డిగారి మధుసూదన్ రెడ్డి తెలిపారు. అనంతరం స్వామివారి రథోత్స వము, శనివారము ఉదయము పంచామృతా భిషేకం, ధ్వజావరోహణం, పూర్ణాహుతి, చక్ర స్నానం, ఉత్సవ పరిసమాప్తి జరుగుతాయని ఆయన తెలిపారు. గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ పట్టాభి సీతారామచంద్రస్వామి స్వామివారి కళ్యాణం అనంతరం రైతు సంఘంచే స్వామివారి ప్రసాదము,భోజనాలు ఉంటాయని ఆలయ చైర్మన్ పెద్దరెడ్డి గారి మధుసూదన్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు సస్పెండ్

మద్దూరు మార్చి 26 (జనం సాక్షి) మద్దూరు మండల పరిధిలోని మోమినాపూర్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని తో తెలుగు ఉపాధ్యాయుడు స్వామి అసభ్యంగా ప్రవర్తించినట్టు సోషల్ మీడియాలో ప్రచారం కొనసాగింది. సమాచారం తెలుసుకున్న జిల్లా విద్యాధికారి గోవిందరాజులు విచారించి ఉపాధ్యాయుడు స్వామిని విధుల నుండి సస్పెండ్ చేసినట్టు ప్రకటించారు. విద్యార్థినిని నారాయణపేట జిల్లాకు చెందిన షీ టీం అధికారులు మరియు చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు విచారించినట్లు సమాచారం. విద్యార్థిని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యొక్క ఫిర్యాదు మేరకు మద్దూర్ పోలీస్ స్టేషనులో కేసు నమోదు అయినట్టు సమాచారం. ఉపాధ్యాయున్ని సంపూర్ణంగా ఉద్యోగం నుండి తీసివేయలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

# ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోరా ? : బిఆర్ఎస్



మహమ్మదాబాద్,మార్చి 26: మహమ్మదాబాద్ మండల కేంద్రంలో గురువారం నాడు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దిండికాడి గోపాల్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా మండల పరిధిలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా,రైతులకు అందాల్సిన రైతుబంధు నిధుల విడుదలలో జాప్యం వంటి అంశాలను ప్రస్తావిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ, మండలంలో కొంతమంది అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఈవ్యవహారంపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అలాగే రైతులకు ముఖ్యమైన రైతుబంధు పథకం నిధులు సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ సీజన్ మధ్యలోనే నిధులు అందకపోవడంతో రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, రైతుబంధు నిధులను సక్రమంగా విడుదల చేయడంతో పాటు ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దిండిగాడి గోపాల్,ఉమ్మడి గండీడ్ మండల్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,గాధిర్యాల్ సర్పంచ్ టీ మణికమ్మ,మాజీ సర్పంచ్ లు పి వెంకట్రాంరెడ్డి,గీత పాండు,రాజేశ్వర్,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాధిర్యాల్ విద్యార్థి ప్రతిభకు గురుకులంలో సీటు... గ్రామానికి గర్వకారణం !





మహమ్మదాబాద్,మార్చి 26 జనంసాక్షి : చిన్న గ్రామం...కానీ పెద్ద లక్ష్యం!గాధిర్యాల్ గ్రామానికి చెందిన ఓ విద్యార్థి తన కృషి,పట్టుదలతో గురుకులంలో సీటు సాధించి అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు.మండలంలోని గాధిర్యాల్ గ్రామానికి చెందిన గండిటి విష్ణువర్ధన్,ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ తన ప్రతిభను చాటుకొని,మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల బాయ్స్ పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి అర్హత సాధించాడు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన గండిటి విష్ణువర్ధన్,గౌవురామొల్ల దీక్షిత,కష్టపడి చదువుతూ ఈవిజయాన్ని అందుకోవడం విశేషం.గ్రామీణ వాతావరణంలో చదువుకుంటున్నప్పటికీ,లక్ష్యంపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో ముందుకు సాగడం ద్వారా అతను ఈస్థాయికి చేరుకున్నాడు.వారి విజయం గ్రామంలోని ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోంది. విష్ణువర్ధన్ గురుకులంలో సీటు సాధించిన విషయం తెలిసిన వెంటనే గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.గ్రామస్తులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అతనిని ఘనంగా,అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ,గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా కృషి, పట్టుదలతో ఉన్నత విద్యా అవకాశాలను సొంతం చేసుకోవచ్చని పేర్కొన్నారు.తల్లిదండ్రులు పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపితే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు.విద్యార్థి విష్ణువర్ధన్, గౌవురమొల్ల దీక్షిత, విజయం,గాధిర్యాల్ గ్రామానికి గర్వకారణంగా నిలవడమే కాకుండా,మరింత మంది చిన్నారులకు ప్రేరణగా మారుతోంది.

గౌవురామొల్ల దీక్షిత,

# ప్రశాంతంగా ముగిసిన బార్ సోసియేషన్ ఎన్నికలు

## - రెండోసారి అధ్యక్షులుగా ఎన్నికైన కిరణ్ కుమార్



వనపర్తి బ్యూరో మార్చ్ 26 జనంసాక్షి వనపర్తి బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం జిల్లా కోర్టు ఆవరణలో ప్రశాంతంగా ముగిశాయి. అధ్యక్షులుగా కిరణ్ కుమార్ రెండోసారి విజయం సాధించారు. జనరల్ సెక్రెటరీగా వెంకటరమణ కూడా రెండోసారి విజయం సాధించారు ,బార్ అసోసియేషన్ లో మిగిలిన సభ్యులు ఏకగ్రీవం కాగా అధ్యక్ష కార్యదర్శులకు మాత్రమే పోటీ నిర్వహించారు. మొత్తం వనపర్తి బార్ అసోసియేషన్ లో 177 ఓట్లకు గాను 159 ఓట్లు పోలయ్యాయి, ఇందులో అధ్యక్షుడు కిరణ్ కుమార్ కు 92 ఓట్లు రాగ ఆయనపై పోటీ చేసిన అభ్యర్థికి 63 ఓట్లు లభించాయి, జనరల్ సెక్రెటరీ పోటీ చేసిన వెంకటరమణకు 98 ఓట్లు రాగా ఆయనపై పోటీచేసిన అభ్యర్థికి 58 ఓట్లు లభించాయి ,ఉదయం 10 గంటల నుంచి నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహించి అనంతరం ఫలితాలను వెల్లడించారు ,ఎన్నికల అధికారులుగా కృష్ణమోహన్ ,రాహుల్ వ్యవరించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులు ఉపాధ్యక్షులుగా ఉత్తరయ్య ,ట్రెజరర్ గా ఎండి అహ్మద్, జాయింట్ సెక్రటరీగా రాంధులి ,లైబ్రరీ సెక్రటరీగా ఎండి రియాజ్ ,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా ఎన్ తిరుపతయ్య, కార్యవర్గ సభ్యులుగా వెంకటేశ్వర్ రెడ్డి, భరణి నాథ్ ,శ్రీనాథ్ ,నరేంద్రబాబు ,చిరంజీవి లు ఎన్నికయ్యారు వీరు ఏప్రిల్ ఒకటో తేదీన పదవీ బాధ్యతలు చేపట్టినట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులను న్యాయవాదులు అభినందించి శాలువా పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# చిత్రియాల్ ఇసుకకు వేలం

పాపన్నపేట, మార్చి 26 (జనంసాక్షి) : మండల పరిధి లోని చిత్రియాల్ గ్రామ శివారులో ఈనెల 17 న రెవెన్యూ శాఖ సిబ్బంది సీజ్ చేసిన ఇసుక కు వేలం పాట నిర్వహిస్తామని పాపన్నపేట తహసీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. ఆసక్తి గల వారు రూ.10 వేలు కట్టిఈ నెల 31 న అ ప్రాంతం లోనే వేలం పాటలో పాల్గొనాలని ఆయన సూచించారు. సుమారు 55 ట్రాక్టర్ల ఇసుక ఉంటుందని,ఈ వేలంలో ఎక్కువ పాట పాడిన వారికి ఇసుక తీసుకునే హక్కు కల్పిస్తామని వెల్లడించారు.

# విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

రేవల్లి, మార్చి 27 (జనంసాక్షి) రేవల్లి మండల కేంద్రంలోని మాదరమోని లక్ష్మమ్మకు (45) కు చెందిన పాడి గేదె ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ పట్ల మృతి చెందింది. సంఘటనపై ఉన్నతాధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు రైతు లక్ష్మమ్మ వాపోయారు. పాలు ఇచ్చే గేదె ఇలా మరణించడం మేము జీర్ణించుకోలేక పోతు న్నామని ఈ విషయపైన ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

# జడ్చర్ల అభివృద్ధిపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పెషల్ ఫోకస్



జడ్చర్ల, మార్చి 26 (జనంసాక్షి): జడ్చర్ల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో, మంత్రులతో జరిపిన భేటీల్లో గురువారం పలు కీలక ప్రతిపాదనలు చేశారు. నియోజకవర్గ రవాణా, పర్యాటక, పారిశ్రామిక రంగాల్లో మార్పులు కోరుతూ ఎమ్మెల్యే గళమెత్తారు. ఈ మేరకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో భేటీ అయిన ఎమ్మెల్యే, జడ్చర్లకు ప్రత్యేక ఆర్టీసీ డిపో మంజూరు చేయాలని కోరారు. రాజాపూర్, మిడ్జిల్, నవాబుపేట మండలాల్లోని మారుమూల గ్రామాలకు కొత్త బస్ రూట్లు, స్టాపులు ఏర్పాటు చేయాలని విన్నవించారు. జడ్చర్ల కొత్త బస్టాండ్‌ను ఆధునీకరించి ప్లాట్‌ఫాంలు పెంచాలని, పాత బస్టాండ్‌ను తిరిగి అందుబాటులోకి తేవాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అసెంబ్లీ జీరో అవర్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదండాపూర్ రిజర్వాయర్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. ఇక్కడ టూరిజం హోటల్, బోటింగ్ మరియు ట్రెకింగ్ సౌకర్యాలు కల్పిస్తే హైదరాబాద్‌కు సమీపంలో ఉన్నందున పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అలాగే పోలేపల్లిలోని లెదర్ పార్కును పునరుద్ధరించాలని కోరారు. ఇదే క్రమంలో ఫార్మా సెజ్ లోని కొన్ని కంపెనీలు చెత్తను తగులబెడుతూ వాతావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయని, అటువంటి పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలిని డిమాండ్ చేశారు.

# ఆన్లైన్లోనే ఇసుకకు అనుమతి తీసుకోవాలి



వీపనగండ్ల మార్చి 27( జనం సాక్షి) మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాలకు ఇసుకను తరలించడానికి ప్రభుత్వ అనుమతి తప్పనిసరి తీసుకోవాలని మండల తహసీల్దార్ శివకుమార్, స్థానిక ఎస్సై జె నరేష్ కుమార్ అన్నారు.పత్రికా ప్రకటన సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇసుక అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అనుమతులు తీసుకో వాలని వివరించారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి ఇసుక అనుమతి కోసం ఆఫ్లైన్ పద్ధతి ద్వారా అనుమతులు ఇవ్వబోమని అన్నారు.ఇసుక అనుమతి కోసం ప్రభుత్వం నిర్దేశించిన వెబ్సైట్ ద్వారా అనుమతి పొందాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అనుమతి తీసుకోకుండా ఇసుకను తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేస్తామని సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఇసుక రిచ్ ల దగ్గర సీసీ కెమెరాలను త్వరలోనే ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు

చేర్యాల (జనంసాక్షి) మార్చి 26 : ముఖ్యమంత్రి సహాయనిది పేద ప్రజలకు వరం లాంటిదని జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు అన్నారు. పేద మధ్యతరగతి సామాన్య ప్రజల కు ఆపదలో ఉన్న ప్రతి నిరుపేదకు ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంతో దోహదపడు తుందని అన్నారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన మేడిపల్లి యాదయ్య కుమార్తె కటికల కల్యాణి కి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును గురువారం వారి ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. వారి వెంట సోషల్ మీడియా నాయకులు సొంటె విక్రమ్, చేర్యాల పట్టణ ఎస్సీ సెల్ నాయకులు మల్లిగారి నర్సింహులు ఉన్నారు.

